నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి







మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం 17 జూలై 2024 పేజీలు 8

# భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు

- ప్రశాంతంగా ఉత్సవాలు ముగిసేలా చూడాలి.
- ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దు.
- ఆయుధాల ప్రదర్శన, రెచ్చగొట్టే సంజ్ఞలు మరియు కార్యకలాపాలు నిషేదం.
- సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు.
- విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి.
- జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి. ; మంగళవారం నాడు మెదక్ జిల్లా ఎస్.పి .ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్. మాట్లాడుతూ.మొహర్రం సందర్భంగా జిల్లా పోలీసులు ఇప్పటికే మొహర్రం నిర్వాహకులు, కమిటీలతో శాంతి, మతసామరస్యం కోసం సమావేశాలను నిర్వహించామని మొహర్రం నిర్వాహకులు, కమిటీలు కచ్చితంగా పోలీస్ వారి సూచనలను ఆదేశాలను పాటించాలని ఈ సందర్భంగా తెలిపారు. మొహర్రం ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అందరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్పీ గారు సూచించారు. వేడుకలు ప్రశాంత వాతారణంలో ముగిసేందుకు సిబ్బంది కృషి చేయాలని ఇందుకు మొహర్రం నిర్వాహకులు, కమిటీ సభ్యులు కూడా సహకరించాలని అన్నారు.

వివరాలు 2లో

### 16వ మున్సిపల్ వార్డులో...

# 'స్పెషల్ డ్రైవ్'

-జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలి
-పాత మున్సిపల్ వెనుక భాగంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన -డ్రైనేజీలో మురికి వాటర్ -వెళ్లకపోవడంతో డెంగు మలేరియా పలు -వ్యాధులు వచ్చే -ప్రమాదం ఉంది వెంటనే మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ -పాత మున్సిపల్ -వెనుక భాగములో -శాశ్వత పరిష్కారం -నిర్వహించాలని -కాలినవాసులు తెలిపారు



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని 16 వార్డు లో పారిశుద్యంపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి కృష్ణ తో పాటు కౌన్సిలర్ నారాయణ గుప్తా ఆధ్వర్యంలో మంగళవారం కాలిని వాసుల నుండి సమస్యలు మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అధికారులు వార్డులో తిరుగుతూ వీధి దీపాలు మరియు డ్రైనేజీల పాత మున్సిపల్ వెనుక భాగంలో డ్రైనేజీ సరిగా లేకపోవడంతోని గత సంవత్సరం క్రితం నుండి డ్రైనేజ్ మురికి వాటర్ వెళ్లకపోవడంతో పరిష్కారానికి కృషి చేస్తామని కాలిని వాసులకు 16వ వార్డ్ కౌన్సిలర్ కొడిపాక నారాయణ గుప్తా, చైర్మన్ తో పాటు తెలిపారు, పరిస్థితులను పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, వార్డ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది, వినోద్, ఇర్ఫాన్, పలువురు కాంగ్రెస్ నాయకులు వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



# ఆసిడిఎస్ ఆద్వర్యంలో అమ్మ మాట కార్యక్రమం




సంగారెడ్డి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన మునిపల్లి లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సూపర్ వైజర్ ఈనెల 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు అమ్మ మాట కార్యమం నిర్వహిస్తున్నట్లు, కార్యక్రమంలో బాగంగా మంగళవారం మునిపల్లి మండలం చిన్న చెల్మడ గ్రామం లో ర్యాలీ నిర్వహించి తల్లి తండ్రులతో సమావేశం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతను వివరించారు. రెండున్నర సంవత్సరాల పిల్లల నుండి అంగన్వాడి కేంద్రంలో నమోదు చేయించాలని తెలిపారు 0 నుండి ఐదు సంవత్సరాల వరకు పిల్లల యొక్క పెరుగుదలను పర్యవేక్షణ ప్రతి నెల చూస్తారని అలాగే ప్రతి మూడు నెలలకు ఒకసారి పిల్లల యొక్క అసెస్మెంట్ కూడా నిర్వహిస్తారని వాళ్ళు ఏకృత్యంలో ఎంతవరకు అభివృద్ధి చెందారనేదాన్ని ఈ పర్యవేక్షణ కార్డులో గుర్తిస్తారని, పిల్ల యొక్క అభివృద్ధిని పేర్కొంటారని ఐసిడిఎస్ సిబ్బంది తెలిపారు.

# పేద పిల్లలు ఎదుగుదలే సత్యసాయి కళాశాల కృషి

**ఎందరో కోటీశ్వరులు ఉన్నారు కొంతైనా ఇలాంటి సంస్థలకు తోడ్పడాలి అద్భుతమైన అనుభూతులు పొందారు నటుడు సుమన్**





కొండపాక మేజర్ న్యూస్ సమాజానికి సద్గురు శ్రీ మధుసూధన సాయి వారు చేస్తున్న సేవలు అమోఘమని ప్రముఖ సినీ నటులు సుమన్ అన్నారు. మంగళవారం నాడు కొం డపాక లోని శ్రీ సత్యసాయి ప్రశాంతి నికేతనం మహిళా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కళాశాల చైర్పర్సన్, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కళాశాల ఆవరణలో ఉన్న సరస్వతి విగ్రహానికి సుమన్ పూలమాలలు వేశారు. అనంతరం వనమోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. సభా కార్యక్రమానికి ముందుగా నృత్యాలు, భక్తి గీతాలు ఎంతగానో అలరించాయి. అనంతరం జరిగిన సభలో ఎమ్మెస్సీ మేథమాటిక్స్లో గోల్డ్ మెడల్ సాధించిన దివ్యభారతిని సుమన్ చేతులమీదుగా శాలువా కప్పి అభినందించారు.

వివరాలు 2లో

# భక్తులకు అసౌకర్యం కలిగించొద్దు

- ప్రశాంతంగా ఉత్సవాలు ముగిసేలా చూడాలి.
- ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దు.
- ఆయుధాల ప్రదర్శన, రెచ్చగొట్టే సంజ్ఞలు మరియు కార్యకలాపాలు నిషేదం.
- సోషల్ మీడియాలో విద్వేషకర, తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు.
- విధులను సమర్థవంతంగా నిర్వహించాలి.
- జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.




మొదటిపేజీ తరువాయి...
సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తూ ఎవరికీ కేటాయించిన స్థానాలలో వారే విధులను నిర్వర్తించాలని, ఉన్నతాధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. బందోబస్తు సమయంలో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, సెక్టార్ వైజ్‌గా తమకు కేటాయించిన ప్రాంతాల్లో విధులను నిర్వర్తించాలన్నారు. పీర్ల ఊరేగింపు సమయంలో సమస్యాత్మక ప్రాంతాల్లో ఊరేగింపు జరుగుతున్న సందర్భంలో ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రతి ఒక్కరిపై దృష్టి సారించాలన్నారు. అలాగే ముందుగా నిర్ణయించిన సమయ షెడ్యూల్‌ను ప్రకారం మొహర్రం ఉత్సవాలను నిర్వహించాలని మరియు ఊరేగింపు ముందుగా నిర్ణయించిన రోడ్ మ్యాప్‌కు ఖచ్చితంగా కట్టుబడి ఉండాలని ఆయుధాల ప్రదర్శన, రెచ్చగొట్టే సంజ్ఞలు మరియు కార్యకలాపాలు ఖచ్చితంగా నిషేధిమని ఎవరైనా ఆయుధాల ప్రదర్శన, రెచ్చగొట్టే సంజ్ఞలు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారు ఎంతటి వారైనా వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని అలా కాదని ఎవరైనా తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని జిల్లా పోలీసులు నిరంతరం గమనిస్తారని అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎవరైనా సామాజిక మాధ్యమాలు అయిన వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాలను వేదికగా చేసుకోని తప్పుడు, విద్వేషకర పోస్టులు చేసిన, షేర్ చేసినా వారి సమాచారాన్ని పోలీస్ వారి ఐ.టి సెల్ నెం. 8712657960 తెలియజేయాలని అట్టి సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అన్నింటికంటే మించి ఊరేగింపును బయటకు తీసుకురావడానికి పోలీసుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని అన్నారు.

# పారిశ్రామిక కార్మికుల భద్రతలో భాగంగా టీబీ అవగాహన







సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; సంగారెడ్డి పరిధిలోగల అరోమా రెస్టారెంట్ లో మంగళవారం రోజు ఉదయం పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు టీబీ వ్యాధి సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి పరిశ్రమలు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా పారిశ్రామిక కేంద్రం జనరల్ మేనేజర్ డి ప్రశాంత్ కుమార్ పిలుపునిచ్చారు ఐ యాం ఫర్ టీబీ ప్రాజెక్టులో భాగంగా టీబీ అలర్ట్ ఇండియా వారు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీబీ నిర్మూలన సామాజిక బాధ్యతగా తీసుకోవడం వలన చాలా కుటుంబాలు రక్షించిన వారవుతామనీ, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలను అనుసరించి ప్రతి పరిశ్రమలో టీబీ కార్యక్రమాలు నిర్వహించాలనే సమాచారాన్ని అందజేశామని టీబీ నివారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎన్ టి ఈ పి , టీబీ అలెర్ట్ వారికి సహకరించాలని ఆయన కోరారు . క్షయ వ్యాధి అవగాహన కార్యక్రమాలు చేస్తున్నటువంటి టీబీ అలెర్ట్ ఇండియా సంస్థను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా టీబీ నివారణ అధికారిని డాక్టర్ జి రాజేశ్వరి మాట్లాడుతూ పరిశ్రమలలో పనిచేస్తున్న వారందరూ ఒక చోట ఉండి పనిచేయడం వలన టీబీ ఒకరి నుండి ఒకరికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి సేవలు అందించడానికి తాము సిద్ధంగా ఉన్నామని కాబట్టి ఎన్ టి ఈ పి సేవలను వినియోగించుకోవాలని ఆమె తెలియజేశారు . టీబీ వచ్చిన వారిని పనిలో నుండి తీసివేయాల్సినా అవసరం లేదని వారికి తగిన సహకారం అందిస్తే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ఆమె తెలియజేశారు . ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు తమ పరిశ్రమలలో చేపట్టిన టీబీ కార్యక్రమాల అనుభవాలను పంచుకున్నారు. అలాగే టీబీ నివారణకు తమ పరిశ్రమల నుండి పూర్తి మద్దతును ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీబీఅలర్ట్ ప్రాజెక్టు సిబ్బంది పి. పరస పురుషోత్తం,పి. కృష్ణ , జె శ్రీకాంత్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా ఎన్ టి ఈ పి సిబ్బంది చెన్నయ్య , ,శ్రీనివాస్, దేవేందర్ ,నర్సిరెడ్డి, అరుణ పాల్గొన్నారు

# పేద పిల్లలు ఎదుగుదలే సత్యసాయి కళాశాల కృషి





*మొదటిపేజీ తరువాయి...* అనంతరం సుమన్ మాట్లాడుతూ సమాజంలో నైతిక విలువలు పతనమవుతున్న తరుణంలో విద్యార్థినులకు విలువలతో కూడిన విద్యను ఉచితంగా అందించి, ఉన్నత విలువలను కాపాడుతూ భవిష్యత్ తరానికి అలవర్చే విధంగా సద్గురు శ్రీ మధుసూదనా సాయి వారు చేస్తున్న సేవలు ఎందరికో స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఆధునిక యుగంలో సనాతన ధర్మం కోసం, విలువల కోసం మధుసూదనా సాయి వారు చేస్తున్న కృషి ఎంతైనా అభినందనీయం అని అన్నారు. సమాజానికి సేవ చేయాలనే తలంపు ప్రతి ఒక్కరిలో రావాలి అని , అవకాశాలను వినియోగించుకుంటూ తద్వారా సనాతన ధర్మం కోసం కృషి చేయాలి అని, భగవంతుడు ఎక్కడో లేడు అని, మనిషి రూపంలోనే ఉన్నారు అని అన్నారు. తెలంగాణలో ఐదు సంవత్సరాల క్రితం మహిళ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం, నేడు అది యూనివర్సిటీ స్థాయికి ఎదగడం ఎంతైనా గొప్ప విషయం అని అన్నారు.విద్యార్థినులకు ఉచితంగా చదువుతోపాటు, వసతి ఏర్పాటు చేయడం ఆర్థికంగా వారు నిలదొక్కుకునే విధంగా చేస్తున్న ప్రయత్నం ఎంతైనా అభినందనీయం అని అన్నారు. సమాజ హితం కోసం పాటుపడుతున్న ఇలాంటి సంస్థలకు ఆర్థిక ప్రోత్సాహం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. దాతలు ముందుకు వచ్చి ఇలాంటి సంస్థలకు చేయూతనివ్వాలని అన్నారు. సద్గురు శ్రీ మధుసూదనా సాయి వారి నిర్వహణలో, వారి ఆశీస్సులతో కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో 28 క్యాంపస్లు ఏర్పాటు చేసి , 6000 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడమే కాకుండా, ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఉచిత మెడికల్ కళాశాలను నిర్వహించడం ఒక్క సద్గురు శ్రీ మధుసూదనా సాయి వారికి చెల్లిందన్నారు. కళాశాలలో విద్యార్థినిలకు మార్షల్ ఆర్ట్స్ కూడా శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం ముఖ్య అతిథి సుమన్ ను కళాశాల చైర్పర్సన్ పూర్ణిమ శంకర్ , కార్యదర్శి శంకర్ చేతుల మీదుగా ఉచిత రీతిన సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎకడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి సునయన, డిప్యూటీ చైర్ పర్సన్ లు రేష్మ కుందర్, మానస, అధ్యాపక సిబ్బంది, ఇంటన్స్, విద్యార్థులు పాల్గొన్నారు....

# జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్‌లపై అవగాహన అవసరం

• టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ • మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సమస్యలపై లోతైన అధ్యయనం జరుగుతోంది • త్వరలో ఆరోగ్య కార్డులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, : విలేకరులు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విధి విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృాఎత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాధ్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకరమన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృాఎషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

**టియుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం**

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలు లేకుండా పాలన చేస్తున్న కాంగ్రెస్

★భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ ★బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షుడు తోపాటు ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్లు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వామ్య విలువలు అడుగంటి పోతున్నాయని విలువలు లేకుండా పాలన చేస్తున్నారని మహేశ్వరం నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ తోపాటు బడంగ్పేట్ అధ్యక్షుడు ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్లు అన్నారు. సోమవారం నాడు ఖిలా మైసమ్మ దేవాలయం ఆవరణలో బోనాల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ పాటించకుండా చెక్కులు పంపిణీ చేయడానికి వ్యతిరేకిస్తూ మంగళవారం గ్రీన్ హిల్స్ కాలనీలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరవింద శర్మ మాట్లాడారు.... ఐదు సార్లు ఎమ్మెల్యేగా మూడుసార్లు మంత్రిగా సేవలు అందించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కాంగ్రెస్ నాయకులు అవమానించారని ప్రజాస్వామ్యంలో ఓటమిపాలైన కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని ప్రోటోకాల్ లేకున్నా ప్రభుత్వ కార్యక్రమాల్లో స్టేజిపైకి పిలిచి చెక్కులు పంపిణీ చేయించడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోటోకాల్ పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుందని ప్రజాపాలనలో కాంగ్రెస్ నాయకులు తెచ్చిన మార్పు ఇదేనా అని ప్రశ్నించారు....? రాష్ట్రంలో నిత్యం అత్యాచారాలు దోపిడీలు జరుగుతూ ఉంటే ప్రభుత్వం కళ్లు మూసుకొని పాలన చేస్తుందని విమర్శించారు. నిరుద్యోగులంతా రోడ్లపైకి వచ్చే ధర్నాలు చేస్తుంటే ప్రభుత్వం వారిని నిర్దాక్షిణ్యంగా అనగదొక్కేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. 10 సంవత్సరాల కేసీఆర్ పాలనలో తెలంగాణ సభలో సంపద సృష్టించి దేశంలో నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు వెంటనే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి, బడంగ్పేట్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ సూర్ణ గంటి అర్జున్, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి నియోజకవర్గ ఉద్యమకారులు కన్వీనర్ నేలకొండ శ్రీనివాసరెడ్డి, బడంగ్పేట్ కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి, నాయకులు ఆకుల అరవింద, శ్రీనివాస్, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): నాదర్గుల్లోని 9వ డివిజన్లో అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తో పాటు కార్పొరేషన్ మేయర్ హాజరయ్యారు. మహేశ్వరం నియోజకవర్గలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ 9వ డివిజన్ లో అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, తోట శ్రీధర్ రెడ్డి, ప్రోటోకాల్ కార్యదర్శి బంగారి బాబు, నాయకులు సుబాన్ యాదవ్, బంగారి అశోక్, బంగారి మురళి మోహన్ అంగన్వాడి టీచర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు భవిత పునాది అంగన్వాడి కేంద్రాలు





బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 16): మూడు సంవత్సరాల చిన్నారుల భవితకు పునాది ఫ్రీ ప్రైమరీ గా అమ్మ మాట అంగన్వాడి బాటలో చేర్పించండి.మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్ చింతలకుంట అంగన్వాడి సెంటర్ వన్, గుర్రం గూడ అంగన్వాడి సెంటర్ టు మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ... అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని వీధి వీధి లో ర్యాలీతో 15నుండి 20 తారీకు వరకు నిర్వహిస్తూ చిన్నారుల భవిత పునాదికి అంగన్వాడి సెంటర్లలో చేర్పించాలని తల్లిదండ్రులందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రైవేట్ స్కూల్లోకి పంపడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేక ఉన్న ఆదాయము ఖర్చవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు, అంగన్వాడి టీచర్ సుకన్య కుమారి,తల్లులు నవీన, పూజ,లక్ష్మి,విమల, ఏ డబ్ల్యుటి వి.రజిని,వి విజయలక్ష్మి, డ్వాక్రా మహిళలు ఎస్ రాణి, డి ధనమ్మ,ఏఎన్ఎం ధనలక్ష్మి, ఆశ వర్కర్ ఉషారాణి, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



మంచాల, మేజర్ న్యూస్ (జులై 16) : అనుమానస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. సీఐ బాబ్య నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తిప్పాయిగూడ గ్రామానికి చెందిన శివరాల కిషన్ (45) వృత్తి రీత్యా డ్రైవర్, మంగళవారం ఉదయం కడుపు నొప్పితో బాధపడుతూ మండల కేంద్రంలోని ఎండీ యూనస్ ప్రథమ చికిత్స సెంటర్ కు వచ్చి డాక్టర్ కోసం వేచి ఉండగా, వాంతులు, విరేచనాలు ఎక్కువ అవ్వడంతో బాత్రూం కి వెళ్లి అక్కడే కుప్పకూలి చనిపోయాడు. గమనించిన ప్రథమ చికిత్స సెంటర్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి మృతదేహన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనుమానస్పద కేసుగా నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అమ్మవారి విగ్రహాని ధ్వంసం చేసిన తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణంలోని సిద్దాపూర్ కాలనీలో వెలసిన అమ్మవారి విగ్రహాన్ని అక్రమంగా నిన్న సోమవారం నాడు రాత్రి 11.30 గంటలకు తాసిల్దార్ కార్యాలానికి చెందిన అధికారులు పోలీసులతో వచ్చి తొలగించారు. స్థానిక ప్రజలు నిత్యము కొలిచే అమ్మవారి గుడిని అధికారులు స్థానికులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఏకపక్షంగా హిందువుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించి అమ్మవారి ఆలయాన్ని ధ్వంసం చేయడానికి నిరసిస్తూ స్థానిక ప్రజలు బిజెపి నాయకుల సహకారంతో స్థానిక ఉపతహసిల్దారుకి పిర్యాదు చేశారు. సంఘటన జరిగిన స్థలాన్ని బిజెపి నాయకులు పరిశీలించి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తిగాక ముందు నుంచే అక్కడ ఉన్నటువంటి స్థానిక రైతులు కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ పంటలకు సంబంధించి కోతల సమయంలో ఆ విగ్రహానికి పూజలు చేసి పంటలు పండించుకునేవారని అలాగే ప్రతి ఆషాడ మాసంలో అమ్మవారికి పూజలు చేసేవారని అలాంటి స్థలాన్ని ప్రభుత్వ అధికారులు ధ్వంసం చేయడం విచారకరమని కావున తాహసిల్దార్ తక్షణమే ఈ విషయమై చర్య తీసుకుని ఆ గుడికి సంబంధించిన స్థలాన్ని ప్రభుత్వపరంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓదెల మాణిక్ రావు,బీజేపీ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, మండల అధ్యక్షులు సుధాకర్, పట్టణ కిసానమోర్చా అధ్యక్షులు శివలింగం, శ్రీశైలం మొగులయ్య నర్సింలు నాగేష్, నాగేష్ పంతులు, రుద్రప్ప, వెంకటాపురం నర్సింలు, సాయి మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగనవాడి బాట



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ పట్టణంలోని మంగళవారం అమ్మ మాట అంగన్వాడి బాట మంగళవారం మున్సిపల్ చైర్మన్ మామిళ్ల జ్యోతి కృష్ణ, తో పాటు అంగన్వాడీ టీచర్లు పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ మామిళ్ల జ్యోతి ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ బాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని మహిళా అభివృద్ధి, శశి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, కౌన్సిలర్లు కొడిపాక నారాయణగుప్త, శ్రీశైలం గౌడ్, అంగన్వాడి టీచర్, తదితరులు పాల్గొన్నారు,

# పరిశోధనలో జవాబుదారీతనం అవశ్యం

## గీతం ఆతిథ్య ఉపన్యాసంలో బార్క్ పూర్వ శాస్త్రవేత్త డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని






పటాన్ చెరు మేజర్ న్యూస్ ; పరిశోధనలో జవాబుదారీతనం ఆవశ్యమని, పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకుని, ఆచరణాత్మక పరిష్కారాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలని బాబా అణు పరిశోధనా సంస్థ పూర్వ శాస్త్రవేత్త, ముంబైచి విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కె.ఇందియా ప్రియదర్శిని సూచించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతిక శాస్త్రం అభివృద్ధికి ప్రాథమిక పరిశోధన: రసాయన / జీవ శాస్త్రాల సమన్వయంలో సవాళ్లు, అవకాశాలు' అనే అంశంపై మంగళవారం ఆమె అతిథ్య ఉపన్యాసం చేశారు.రసాయన, జీవ శాస్త్ర రంగాలలో ప్రాథమిక పరిశోధన, సాంకేతిక అభివృద్ధిపై ఆమె విలువైన అంతర దృష్టిలను అందించడంతో పాటు కర్క్యుమిన్, సెలినియంలపై తన పరిశోధనా ఫలితాలను సదస్యులతో పంచుకున్నారు. పరిశోధ కులు సృజనాత్మకంగా యోచించాలని, ప్రాజెక్టులను ఇతరుల సహకారంతో చేపట్టాలని, వినూత్న ఆలోచనలను ప్రత్యక్ష ఉత్పత్తులుగా మార్చి, మేధో హక్కులను పొందడం లక్ష్యంగా పెట్టుకోవాలని ఆమె సూచించారు. ప్రశ్నలకు అడగమని ప్రోత్సహిస్తూ, వాటికి వివరణాత్మక జవాబులిచ్చారు.తొలుత, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం అతిథిని సదస్యులకు పరిచయం చేసి, ఇతర సహోధ్యాసకులతో కలిసి సత్కరించారు. తరువాతి తరం పరిశోధకులను వినూత్నంగా ఆలోచించేలా, పనిలో శ్రేష్టత కోసం ప్రయత్నించేలా ప్రేరేపించేలా సాగిన ఈ ఆతిథ్య ఉపన్యాసంలో పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐజిపినీ, అడిషనల్ డిజీపినీ మర్యాద పూర్వకంగా కలిసిన సిపి అనురాధ



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : హైదరాబాద్ మల్టీ జోన్ 1 కార్యాలయరో మల్టీ జోన్ వన్ ఐజిపీ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఐ .చంద్రశేఖర్ రెడ్డిని, తెలంగాణ రాష్ట్ర లా అండ్ ఆర్డర్ అడిషనల్ డిజిపిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మహేష్ మురళీధర్ భగవత్ ను మంగళ వారం రోజున సిపి అనురాధ మర్యాదపూర్వకంగా కలిసి వారికి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులతో జిల్లా భౌగోళిక పరిస్థితులు మరియు శాంతి భద్రతలు తదితర అంశాల గురించి ఇష్టాగోష్టిగా చర్చించుకున్నారు.



# మాస్టర్ మైండ్స్ ఈ-టెక్నో పాఠశాలలో బోనాల ఉత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్మన్



సంగారెడ్డి మేజర్ న్యూస్ ; మాస్టర్ మైండ్స్ ఈ-టెక్నో పాఠశాల లో కరస్పాండెంట్ నవనీత-సంతోష్ ల ఆధ్వర్యంలో ఆషాడ మాసం పురస్కరించుకుని సంప్రదాయంగా వస్తున్న బోనాల పండుగ ఉత్సవాలను విద్యార్థుల ఆటపాటలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ బోనాల ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా చైర్మన్ రాజు సంగాని హాజరయ్యారు..పాఠశాల కరస్పాండెంట్ నవనీత-సంతోష్ మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థులకు బోనాల సంస్కృతిని తెలియచేయాలనే ఉద్దేశంతో మొదటిసారిగా బోనాల ఉత్సవాలను విద్యార్థుల వేషధారణలతో ఆటపాటలతో వైభవంగా నిర్వహించామని అన్నారు...ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అన్నోన్ క్యూఆర్ కోడ్ లు స్కాన్ చేయొద్దు : జిన్నారం ఎస్సై నాగలక్ష్మి

జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండల నూతన ఎస్సై నాగలక్ష్మి సైబర్ మోసాలపై మంగళవారం ప్రజలకు అవగాహన కల్పిస్తూ పలు సూచనలు సలహాలను చేశారు.ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయమని పంపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలా చేస్తే అది సైబర్ నేరమని గుర్తించాలని ప్రజలకు సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించారు. దీనికి సంబంధించి 1930 డయల్ చేయాలన్నారు.




# రాయికోడ్ నూతన ఎస్సై పి కిష్టయ్యకి సన్మానించిన మండల టిఆర్ఎస్ నాయకులు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ రాయికోడ్ మండలానికి నూతనగా సబ్ ఇన్స్పెక్టర్ గా కృష్ణయ్య గురువారం నాడు పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం నాడు రాయికోడ్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రాయికోడ్ మండల్ ఎస్సై కిష్టయ్య గారికి ఘనంగా సన్మానించి, స్వీటు తినిపించి స్వాగతం పలికారు. ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విట్టల్ యువత అధ్యక్షులు అంజి ముదిరాజ్ వీరభద్ర టెంపుల్ చైర్మన్ సంగమేశ్వర్ పాటిల్ వైస్ చైర్మన్ తుకారం తదితరులు పాల్గొన్నారు.

# సుల్తాన్పూర్ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాల గురించి అవగాహన





పుల్కల్ మేజర్ న్యూస్; ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలోని జేఎన్టీయూ కళాశాలలో మంగళవారం నాడు తెలంగాణ యాంటీ నేరోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య మాట్లాడుతూ యువత చదువుకోవాల్సిన సమయంలో డ్రగ్స్ మత్తుకు అలవాటు పడి క్రమేపీ దానికి బానిసలై కొంతమంది యువత తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని కొంతమంది మత్తులో నేరాలకు కూడా పాల్పడి జైలు జీవితాలను అనుభవిస్తున్నారు అని తెలియజేశారు , పుష్పన్ కుమాన్, ఆఖిఖ, తెలంగాణ యాంటీ నేరోటిక్స్ బ్యూరో, మాట్లాడుతూ మాదకద్రవ్యాలు మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే పదార్థాలు ఒక ప్రమాదకరమైన వ్యసనానికి యువతరాన్ని దారి మళ్లించి చెడు మార్గాల్లో నడిపిస్తున్న దురాలవాట్లలో మాదకద్రవ్యాల వినియోగం చాలా తీవ్రమైనదని తెలియజేశారు, కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి నరసింహ మాట్లాడుతూ యువత పెడదోవ పట్టడంతో దేశాభివృద్ధి కుంటిపడుతుందని బలహీనంగా ఉన్న యువత ఆధారంగా బలమైన దేశ నిర్మాణం సాధ్యం కాదు అని మాదకద్రవ్యాల వల్ల యువత మాత్రమే కాకుండా దేశ రక్షణ కూడా దెబ్బతింటుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో జోగిపేట సీఐ అనిల్ కుమార్, పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఆచార్య వై రాఘవేంద్రరావు, ఆచార్య ప్రసన్నలక్ష్మి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్ఫో పోస్టర్ ఆవిష్కరణ



మద్దూర్/మేజర్ న్యూస్ : సిద్దిపేటజిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో. ఈ నెల 26,27,28 లలో కే బి ఆర్ కాన్వేన్షన్ హైదరాబాద్ లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్ఫో ను విజయవంతం చేయాలని. సిద్దిపేట జిల్లా ఫోటోగ్రాఫర్ సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు దొంతుల శ్రీకాంత్, మంగళవారం వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్ఫో. కార్యక్రమానికి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్స్ హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గొట్టే పర్తి పరమేశ్వర్, కొరుగింజ శేఖర్, మద్దూరు మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దాసు మహేందర్, కార్యవర్గ సభ్యులు కొలుపుల రాము, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 23న ఇసుక వేలం

చిన్నకోదూర్ మేజర్ న్యూస్: చిన్నకోదూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఈనెల 23 ఉదయం 11 గంటలకు సీజ్ చేసిన ఇసుక వేలం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ జయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనేవారు రూ. 5 వేలు డీడీ చెల్లించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న 03 లారీలను పోలీసులు పట్టుకొని సీజ్ చేసి..అందులో గల ఇసుకను తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో నిల్వ చేయడం జరిగిందని వివరించారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొనాలని సూచించారు.

# గ్రామ దేవతల దేవాలయంలో హలాల్ చేయవద్దు





కొండపాక మేజర్ న్యూస్... ఏ హిందువైనా మన గ్రామాల్లో ఉండబడేటువంటి హిందూ దేవాలయాల్లో హలాల్ చేయించుకోవద్దని హిందూ వాహిని దుద్దెడ శాఖ అధ్యక్షులు గొడుగు వేణు తెలిపారు మంగళవారం హిందూ వాహిని ఆధ్వర్యంలో గ్రామాల్లో తిరుగుతూ ప్రజలకు హలాల్ పై అవగాహన కల్పించి గ్రామ దేవతల ఆలయాల వద్ద ఏర్పాటు చేశారు హలాల్ చేయడం వల్ల గ్రామ దేవతలకు నైవేద్యం పెట్టిన మనకు పాపం తగులుతుంది తప్ప ఎలాంటి పుణ్యం దక్కదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో హిందూ వాహిని కార్యకర్తలు తిరుమల చిలుముల నరహరి శ్రీకాంత్ అనిల్ మహేందర్ బాలాజీ రాజేష్ ప్రమోద్ భరత్ తదితరులు పాల్గొన్నారు

# తండ్రిని చంపిన తనయుడు

కంగ్టి మేజర్ న్యూస్ :నారాయణ ఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరదిలోని చౌకన్ పల్లి గ్రామానికి చెందిన మోడ్డి మారుతీ (65)ని తన తనయుడు నర్సప్ప (20)తన తండ్రిని చంపేసిన సంఘటన చోటుచేసుకుంది. సి.ఐ. చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ఐ. విజయకుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తల్లి చంద్రమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని, మండల పరిధిలోని చౌకన్ పల్లి గ్రామానికి చెందిన మోడ్డి మారుతి (65)ని కొడుకు నర్సప్ప చంపినట్లు తెలిపారు. కొడుకు నర్సప్ప జూదలకు మద్య పానంకు బానిసై తండ్రిని గొడ్డలితో కొట్టడానికి తిరగబడి కొట్టాడని, గ్రామస్తులు తెలిపినట్టు తెలిపారు. మోడ్డి మారుతిని హాస్పిటల్ ను కంగ్టి ప్రభుత్వాసుపత్రికి తరిలించగ, నారాయణ ఖేడ్ నుండి సంగారెడ్డి ఆసుపత్రికి రేపర్ చేయగా జోగిపేట దగ్గర చనిపోయారని తెలిపారు. తల్లి చంద్రమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగింది పేర్కొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావుతో కలిసి కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం బిజెపి శాఖ అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు ఎంపీని ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు.కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారెడ్డి ముత్యం రెడ్డికి ఘన సన్మానం



బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన నారెడ్డి ముత్యంరెడ్డి వాణిజ్య పన్నుల శాఖలో స్టేట్ టాక్స్ ఆఫీసర్ (ఎసీటీఓ)గా విధులు నిర్వహించి.ఇటీవలే పదవి విరమణ పొందగా మంగళవారం గూడెం గ్రామానికి చెందిన పలువురు నారెడ్డి ముత్యంరెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టియుడబ్ల్యూజే కృషి



పుల్కల్ మేజర్ న్యూస్; ఉమ్మడి పుల్కల్ మండల్ జర్నలిస్టులతో మంగళవారం నాడు ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో వెంకట్ రెడ్డి, యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టి యు డబ్ల్యూ జే ( ఐజేయు) నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు దీర్ఘకాలంగా పుల్కల్ మండలం లో ఉన్న జర్నలిస్ట్ సమస్యలు దామోదర్ రాజనర్సింహ మంత్రి గారి దృష్టికి తీసుకెల్లి త్వరలోనే జర్నలిస్టుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల మంత్రి దామోదర రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గం జర్నలిస్టులతో సమావేశమై నియోజకవర్గంలోని జర్నలిస్టు సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను రాష్ట్ర నాయకత్వం తో తెలియజేశారు. ఐజేయు మాజీ కౌన్సిల్ సభ్యుడు వెంకటరెడ్డి, ఆందోల్ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సుమన్,సత్యం, ఉమ్మడి పుల్కల్ మండల అధ్యక్షుడు శివరత్నం మండల పాత్రికేయులు పాల్గొన్నారు.




# బాలుడు అదృశ్యం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బీరప్ప బస్తీకి చెందిన ఏడవ తరగతి చదివే గోపాల్ జెన(14) ఈ నెల 15వ తేదీ ట్యూషన్ వెళ్తున్నానని ఇంట్లో చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. బాలుడు స్థానిక వాగ్దేవి పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు.ఆందోళన చెందిన తల్లిదండ్రులు తెలిసినవారు బంధువుల వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు.దీంతో మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు మిస్సింగ్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# జర్నలిస్టులకు ట్రేడ్ యూనియన్‌లపై అవగాహన అవసరం

- టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ
- మీడియా అకాడమీ ఆధ్వర్యంలో సమస్యలపై లోతైన అధ్యయనం జరుగుతోంది
- త్వరలో ఆరోగ్య కార్డులు




అల్లాపూర్, మేజర్ న్యూస్ : విలేకరులు తమ వృాఎత్తి నైవుణ్యాన్ని పెంపొందించుకోవడమే కాకుండా, ట్రేడ్ యూనియన్ విది విధానాలపై అవగాహన కల్పించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ సూచించారు. మంగళవారం నాడు యూనియన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా శాఖ మరియు కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ల నేతృాఎత్వంలో శేషాద్రి నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షతన జరిగిన సమావేశం లో టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ లో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న బాద్యులను జర్నలిస్టులు సత్కరించారు. రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన విరాహత్ అలీని గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో విలేకరుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక అనేక ఇబ్బందుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో జర్నలిస్టుల గొంతుకగా పోరాటం చేస్తున్న కె.శ్రీనివాస్ రెడ్డికి ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ పదవిని అప్పగించడం ద్వారా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి మార్గం సుగమం చేసిందన్నారు. మీడియా అకాడమీ ఆధ్వర్యంలో మునుపెన్నడూ లేని విధంగా సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో విలేకరుల సమస్యలపై తరచుగా సమావేశాలు, చర్చలు జరుగుతున్నాయన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టులు ఆరోగ్య పథకాన్ని కోల్పోవడంతో, సరైన వైద్య సదుపాయాలు అందక పలువురు విలేకరులు ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ త్వరలోనే హెల్త్ కార్డులను అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హుడైన ప్రతి విలేఖరికి అక్రిడిటేషన్ అందాల్సిన అవసరం ఉందని, అయితే మార్కెట్లో విచ్చలవిడిగా ఎవరికి పడితేవారికి అక్రిడిటేషన్లు దొరకడం విచారకం మన్నారు. నికార్సైన జర్నలిస్టులు మార్కెట్లో అంగడి సరుకుగా మారిన అక్రిడిటేషన్లను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులందరికీ మండల జిల్లా కేంద్రాలుగా పరిగణలోకి తీసుకుంటూ ఇళ్ల స్థలాలను మంజూరు చేసే విధంగా యూనియన్ కృాఎషి చేస్తుందని స్పష్టం చేశారు. గతంలో ఓ సంఘం ప్రభుత్వం తమ జేబులో ఉందని చెప్పుకుంటూనే జర్నలిస్టులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ పెద్దలు బహిరంగంగా ఎలాంటి ప్రకటనలు చేయనప్పటికీ పాలాభిషేకాలు చేస్తూ లేనిపోని భ్రమలను కల్పించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘాలతో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.

**టియుడబ్ల్యూజె నూతన కమిటీ కి సన్మానం..**

టీయూడబ్ల్యూజే నూతన రాష్ట్ర కమిటీ లో గ్రేట్ హైదరాబాద్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న జర్నలిస్టు నాయకులను ఈ సందర్భంగా సన్మానించారు. కోశాధికారిగా ఎన్నికైన మోతే వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, అయితే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, గౌస్ మొయినుద్దీన్, అనిల్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబా, ప్రధాన కార్యదర్శి అశోక్, హెచ్ యు జే అధ్యక్షులు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మల్కయ్య, మామిడాల రవీందర్ రెడ్డి, సలీం పాషా, తొట్ల పరమేష్, మల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు అధ్యక్షత వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వెంకట్రాంరెడ్డి, కూకట్పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండి కరీం, రంజిత్, జిల్లా కార్యవర్గ సభ్యులు, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : అంగన్వాడీ కార్యకర్తల సంగం అధ్యక్షులు గూడ వరమ్మ

జగద్గిరిగుట్ట మేజర్ న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని కాంగ్రెస్ నాయకురాలు మాజీ కౌన్సిలర్, అంగన్వాడీ కార్యకర్తల సంగం అధ్యక్షులు గూడవరమ్మ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మద్దూర్ నగర్ అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని గూడవరమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా గూడవరమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలను గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వన అంగన్వాడీ కార్యకర్తలకు పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యకర్తలకు జీతాలు పెరగడంతో పాటు పిల్లలకు కూడా అన్ని వసతులు కల్పించబడతాయని తెలిపారు. జగద్గిరిగుట్ట డివిజన్ ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా కబ్జాలవుతున్నాయని కబ్జాలను ఆపి అంగన్వాడి కేంద్రాలు నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కే జగన్, అంగన్వాడి సూపర్వైజర్ శ్రీదేవి, అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి, రేణుక,



సత్యలక్ష్మి, ఉమారాణి, సంతోషి, ఆశ వర్కర్లు స్వప్న, లక్ష్మి, బాలికల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధి పనులు పరిశీలన



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. లోకయుక్త కోర్టు ద్వార సాధించిన కోటీ 75 లక్షల రూపాయల నిధులతో బోరబండ సైట్ 3లో గల స్మశాన వాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను పీజేఆర్ ఎస్పీఆర్‌హిల్స్ ఉమ్మడి బస్తీల ఐక్యత సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు మంగళవారం పరిశీలించారు. అనంతరం కమిటీ అధ్యక్ష్యులు వేముల యాదయ్య మాట్లాడుతూ 54 బస్తీల ప్రజల సౌకర్యం మేరకు ఆ నాడు పీజేఆర్ చేసిన కృషి ఫలితంగా వైకుంఠధామం కోసం ప్రభుత్వం 5 ఎకరాల స్థలం కేటాయించింది. కొంత మేర అభివృద్ధి పరిచినా అంతిమ సంస్కారాలకు ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను గ్రహించి స్మశాన వాటికను అభివృద్ధి పరుచాలన్న తలంపుతో ఈ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, సంబంధిత శాఖ అధికారులను కలిసి స్మశాన వాటిక అభివృద్ధిని కోరుతూ అనేక మార్లు వినతి పత్రాలు అంజేయడం జరిగింది. ఎలాంటి స్పందన లేకపోవడంతో లోకయుక్త కోర్టును ఆశ్రహించిన మేరకు స్మశాన వాటిక అభివృద్ధికి ప్రభుత్వం కోటి 75 లక్షల నిధులు కేటాయించింది. మంజూరైన ఈ నిధులతో ఘాట్లు, స్నానాల గది, అస్థికలు భద్రపరుచూ రూం, పిండ ప్రధానం చేయుటకు హాల్, గ్యాస్‌తో ఖననం చేయు సిస్టం అలాగే వేయింటింగ్ హాల్ లాంటి నిర్మాణాలు చేపడుతున్నామని తెలుపుతూ మిగిలిన పనులు చేయటానికి అవసరమైన నిధుల కోసం కృషి చేస్తున్నాము అవసరమైతే తిరిగి లోకయుక్త కోర్టును ఆశ్రహించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్ష్యులు బిట్ల చెన్నయ్య, వైస్ చెర్మెన్ గౌలుసుల ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి పి.సుబ్బయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ వేముల వెంకటేష్ , సభ్యులు ముద్దంగుల శేఖర్, గళ్ళ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ కమిటీలకు చెక్కుల పంపిణీ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఆషాడ మాసం బోనాలను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం అమ్మ వారి దేవాలయాలకు అందజేస్తున్న ఆర్థిక సహాయంలో భాగంగా ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని దేవాలయాల కమిటీలకు చెక్కుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ఎల్బీనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జరిగింది. కార్యక్రమం ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి చేతుల మీదుగా వనస్థలిపురం డివిజన్‌కు సంబందించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మా యాదవ్, వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పుస్తావిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ ;సుద్దా ల హనుమంతు ప్రజాకవిసమగ్ర సాహిత్యం జీవితం వుస్తకావిష్కరణ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది.కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి ఆవిష్కరించారు.సురవరం మాటలు ఇలా.. తెలంగాణ పోరాటం ముస్లిం కు వ్యతిరేకం కాదు..బీజేపీ ప్రచారం వక్రీకరణ చేస్తున్నది వెట్టిచాకిరి కి వ్యతిరేకం గా పోరాటం జరిగింది కలకారులు కవులు పాత్ర సాయుధ పోరాటానికి మ దత్తు ఇచ్చాడు.సాయుధ పోరాటం లో పాల్గొన్నాడు.ఇంకా సాహిత్యం వచ్చేది కాని అనారోగ్యం తో సుధాల చనిపోయారు.ఆయన వారసుడిగా అశోక్ తేజ సినిమాలకు ప్రజా సాహిత్యం అందిస్తున్నారు.నాటి వస్రుల త్యాగాలు పోరాటాలు నేటి తరానికి తెలియాలని సురవరం పేర్కొన్నారు

# విజన్ కంటి ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యేలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ప్రగతినగర్ లో బెస్ట్ విజన్ కంటి ఆసుపత్రిని మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు, బిల్డింగ్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెస్ట్ విజన్ కంటి ఆసుపత్రి ద్వారా అత్యాధునిక పరికరాలతో అన్ని రకాల కంటి వైద్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు చిట్ల దివాకర్, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ తెలంగాణ ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యాచరణ సమితి వినతిపత్రం అందజేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2.8లక్షల మంది పెన్షనర్ల బాగోగులు,సమస్యలను పరిష్కరించేందుకు తగిన రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకోవాలంటూ సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దారుల సంయుక్త కార్యచరణ సమితి ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం లక్డికాపూల్‌లోని హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఈ. వెంకటచారికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పెన్షనర్ల జే.ఏ.సి. పిలుపు మేరకు సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్లనుకల్సి వినతిపత్రంను అందజేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జే.ఏ.సి. చైర్మన్ కె. లక్ష్మయ్య,సెక్రెటరి జనరల్ టి. శుభాకర్‌రావులు తెలిపారు. పెన్షనర్ల ప్రధాన సమస్యల్లో నాలుగు విడతల కరువు భత్యం విడుదల,ఈ.హెచ్.ఎస్.కార్డు అమలు,క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ అమలు,రూ.398లతో పనిచేసిన స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు 5శాతం ఐ.ఆర్.ను20శాతం పెంపు,కమ్యూటేషన్ పీరియడ్ 12 సంవత్సరాలకు తగ్గించి,పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు,పెన్షనర్స్ భవన నిర్మాణ కార్యాలయంకు స్థల కేటాయింపు,తదితర సమస్యలను వెంటనే తీర్చాలని వారు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జే.ఏ.సి. కార్యవర్గ సభ్యులు రాజేంద్రబాబు,తులసీ సత్యనారాయణ,జ్ఞానేశ్వర్,సత్యనారాయణరాజు,జనార్ధన్ భట్,సాయిరెడ్డి,ఎం.ఏ. చారి తదితరులు పాల్గొన్నారు.

# కోలుకున్న క్లిష్టమైన ఆరోగ్య సమస్యల రోగి

## కేర్ ఆస్పత్రి వైద్యుల ఘనత



సోమాజిగూడ/మేజర్ న్యూస్: తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగి అద్భుతమైన రీతిలో ఆరోగ్యవంతుడయ్యాడు. క్లిష్టమైన హృద్రోగ సమస్యతో పాటు శరీరంలోని పలు అవయవాల ఆరోగ్యం నవిషమించిన స్థితిలో బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రిలో చేరిన ప్రవాస భారతీయునికి ఆస్పత్రి వైద్యులు అవసరమైన శస్త్ర చికిత్సలు నిర్వహించి, మూడు నెలల పాటు శ్రమించి రోగిని ఆరోగ్యవంతుడిని చేశారు. భారత సంతతికి చెందిన భాస్కర్ పొనుగంటి (43) ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. ఇతను కొంతకాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. శ్వాస ఆడక పోవడంతో పాటు తీవ్రమైన హృద్రోగ సమస్యతో దాదాపు మూడు నెలల క్రితం బంజారాహిల్స్ లోని కేర్ ఆస్పత్రిలో భాస్కర్ చేరారు. రోగికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు.. ఆ రోగి బృహద్ధమని కవాటానికి సంబంధించిన "ఇన్ఫెక్టివ్ ఎండోకార్డిటిస్" వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఇలాంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్ వల్ల రోగికి మూత్రపిండాల వైఫల్యం, ఎడమవైపు పక్షవాతం కలిగించే మెదడు పోటు బ్రెయిన్ స్ట్రోక్ కలిగి రోగి ఆరోగ్యం క్షీణించింది. తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్న ఆ రోగి వెంటిలేటర్ పై ఉన్నప్పటికీ.. అతని బృహద్ధమని కవాటానికి అత్యవసర శస్త్ర చికిత్స చేయడమే సరైన మార్గమని ఆస్పత్రి క్లినికల్ డైరెక్టర్, కార్డియాలజీ విభాగాధిపతి డా. వి.సూర్యప్రకాశరావు నేతృత్వంలోని వైద్య బృందం నిర్ధారించింది. క్లిష్టమైన శస్త్ర చికిత్సను (హై రిస్క్ సర్జరీ) నిర్వహించేందుకు రోగి కుటుంబ సభ్యులు అనుమతించిన అనంతరం ఆస్పత్రికి చెందిన సీనియర్ కార్డియోథొరాసిక్, హార్ట్ ట్రాన్స్ ప్లాంట్ సర్జన్ డా. నగేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం "మెకానికల్ వాల్వ్" వైద్యవిధానం ద్వారా రోగి బృహద్ధమని కవాట మార్పిడిని విజయవంతంగా నిర్వహించింది. దీంతో రోగి ఆరోగ్యం కుదుటపడింది. అనంతరం రోగికి అవసరమైన మరో శస్త్ర చికిత్స నిర్వహించిన తరువాత రోగి అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యారు. దీంతో అతని ఆరోగ్య పరిస్థితి క్లిష్టంగా మారింది. ఈ క్రమంలో రోగిని మెడికల్ ఐసీయూలో ఉంచి.. ఆస్పత్రి అసోసియేట్ క్లినికల్ డైరెక్టర్, క్రిటికల్ కేర్ విభాగాధిపతి డా. జి.భవాని ప్రసాద్ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య సాయం అందించారు. న్యూరాలజీ, నెఫ్రాలజీ, ఇంటెన్సివిటీ, కార్డియాక్ విభాగాలు.. సమన్వయంతో నిరంతర పర్యవేక్షణలో కఠినమైన ఫిజియోథెరపీతో కూడిన బహుళ వైద్య చికిత్స విధానాలను రోగికి అందించాయి. ఈ నేపథ్యంలో దాదాపు రెండు వారాల అనంతరం రోగి ఆరోగ్యం నిలకడగా ఉండి, అతను క్రమంగా కోలుకోవడం ప్రారంభించారు. అనంతరం రోగిని దాదాపు రెండు నెలల పాటు ఐసీయూలోనే ఉంచి అవసరమయ్యే వైద్యసహాయం అందించడంతో అతను పూర్తిగా కోలుకున్నారు. దాదాపు 75 రోజుల తర్వాత రోగి పూర్తి ఆరోగ్యంతో ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. ఈ సందర్భంగా కేర్ ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. అజిత్ సింగ్ మాట్లాడుతూ, డిశ్చార్జ్ అయిన రోగి భాస్కర్ మరలా వైద్య పరీక్షల కోసం ఇటీవల కేర్ ఆస్పత్రికి వచ్చారని, అతని ఆరోగ్య పరిస్థితి పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారని తెలిపారు. ఆసుపత్రి సి ఓ ఓ సయ్యద్ కమ్రాన్ మాట్లాడుతూ, అసాధారణమైన రీతిలో రోగి కోలుకోవడం సంతోషంగా ఉందన్నారు. వివిధ వైద్య విభాగాలు సమన్వయంతో సంక్లిష్టమైన వైద్య విధానాల ద్వారా రోగికి అందించిన వైద్య సాయం అతని ప్రాణాలను నిలబెట్టిందని అభిప్రాయపడ్డారు. వైద్య బృందం ఘనతను ప్రశంసించారు. రోగులకు అవసరమైన వైద్యసహాయం అందించేందుకు తమ ఆస్పత్రి ఎల్లప్పుడూ అంకితభావం కలిగి ఉంటుందన్నారు. అధునాతన వైద్య సంరక్షణతో ఏం సాధించవచ్చో ఈ కేసు ద్వారా వైద్య బృందం నిరూపించిందన్నారు. రోగి కోలుకోవడం అద్భుతమని వ్యాఖ్యానించారు.

## అమీర్‌పేట్ గ్రామంలో జరిగే పీర్ల పండుగ వేడుకల్లో పాల్గొనాలని మాజీ మంత్రి పి. సబితారెడ్డికి ఆహ్వానం అందజేత



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:మహేశ్వరం మండలం అమీర్‌పేట్ గ్రామంలోని ఆషూర్‌ఖానా హవేలిలో జరిగే మొహర్రం పండుగ వేడుకల్లో పాల్గొనాలంటూ మంగళవారం మహేశ్వరం నియోజకవర్గం ఏమ్మెల్యే పి. సబితా రెడ్డి,బి.ఆర్.ఎస్. పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి పి. కార్తిక్ రెడ్డిని రంగారెడ్డి జిల్లా మాజీ చైర్మన్ ,మహేశ్వరం ముస్లీం వెల్ఫేర్ సోసైటీ నియోజకవర్గం అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ సమీర్ ప్రతినిధి బృందంకల్సి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ మండల అధ్యక్షులు మహ్మద్ జలాలుద్దీన్,సోసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా, ఉత్సవ కమిటీ సభ్యులు మహ్మద్ హాబిబుద్దీన్,మహ్మద్ నూరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మపేట్‌లో 17న శ్రీకేదార్‌నాథ్ థామ్ మందిర్ భూమి పూజ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఏల్లమ్‌పేట్ లో కేదార్‌నాథ్ మందిరం భూమి పూజా సమితి ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదిన శ్రీకేదార్‌నాథ్ థామ్ మందిర్ భూమి పూజన్ సమారోహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మల్కాజిగిరి ఏం.పి. ఈటెల రాజేందర్,గోషామహల్ ఏమ్మెల్యే టి. రాజాసింగ్,మాజీ ఏమ్మెల్యే మైనంపల్లి హనుమంత్‌రావు,బి.జె.పి. నాయకురాలు మాదవిలతలను ఘనంగా సత్కరించారు. అనంతరం భూమి పూజ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గోవింద్‌రాఠి,రామ్‌వల్లభ్ భాటీ, డి. ఆర్.ఎస్. ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ దయానంద్ అగర్వాల్,జయ్‌రాజ్ ఇస్పాత్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జన్‌కుమార్,గోయేంకా,రోక్సి రోలర్ ఫ్లోర్ మిల్ ఎం.డి. శివప్రకాష్ బన్సల్, సుహాసినీ ఇంజినీరింగ్ సుబ్బారాయుడు, ఉద్యోగిపతి వినోద్‌కుమార్,పరశురాం,రాంగోపాల్ చౌదరీ,ఉద్యోగపతి సావ్లా పటేల్,సంఘ సేవకుడు బాబుజీ దాస్ బన్సాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ ఆల్వాల్‌లో పోచమ్మ తల్లి ఘటాన్ని వాడ వాడల ఊరేగింపు



ఆల్వాల్ మేజర్ న్యూస్ : ఆశాడం మాసం బోనాల పండగను పురస్కరించుకొని ప్రతి యేటా ఆనావాయితీగా నిర్వహిస్తున్న క్రతువు అమ్మవారి ఘటాన్ని స్థానిక కుమ్మరి రామన్న కోల్ వీరేషం వాడ వాడల మంగళవారం ఊరేగించారు. ఆల్వాల్ ప్రజలందరికి ఆ అమ్మవారి ఆశీస్సులు దండిగా ఉండాలని మొక్కులను చెల్లించారు.ఈ కార్యక్రమం లో పెద్ద సత్యనారాయణ, ఆర్. లక్ష్మణ్, దశరథ, చిన్న సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## చామ్‌రాజ్' నుంచి సరికొత్త టీ రుచులు

### టీ ప్రియుల రుచిని తీర్చనున్న చామ్‌రాజ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: నీలగిరి టీ బ్రాండ్ 'చామ్‌రాజ్' సరికొత్త రుచులను పరిచయం చేసింది. టీను ఇష్టపడే వారు ఈ రుచులను ఆస్వాదించవచ్చు. యునైటెడ్ నీలగిరి టీ ఎస్టేట్స్, కంపెనీ లిమిటెడ్ నుంచి 1922లో స్థాపించబడినదే ఈ ప్రీమియం నీలగిరి టీ బ్రాండ్ 'చామ్‌రాజ్'. దీని ప్రముఖ సీటీసీ బ్రాండ్ 'మాస్టర్ బ్లెండ్ సీటీసీ' కింద రెండు కొత్త వేరియంట్‌లను విడుదల చేసింది. చామ్‌రాజ్ కొత్త మాస్టర్ బ్లెండ్ సీటీసీ టీ దేశవ్యాప్తంగా ఉన్న టీ ప్రియుల రుచిని తీర్చడానికి రూపొందించబ డింది. పాలు, చక్కెరతో సంపూర్ణంగా కలుస్తుంది. మాస్టర్ బ్లెండ్ సీటీసీ ప్యాకెట్ 500 గ్రాములు, 250 గ్రాములు వరసగా రూ.175, రూ.95 ఉన్నాయి.'మాస్టర్ బ్లెండ్ జింజర్' వేరియంట్ బోల్డ్, స్పైసీ అల్లం రుచితో వస్తుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలకు ప్రసిద్ధి చెందిన టీ. మాస్టర్ బ్లెండ్ అల్లం 250 గ్రాముల ప్యాకెట్ రూ. 210కి లభిస్తుంది. 'మాస్టర్ బ్లెండ్ లెమన్' వేరియంట్ ప్రత్యేకమైన రుచిని అందిస్తుంది. తాజా నిమ్మకాయల ఫ్లేవర్ టీతో విలీనం చేస్తుంది. ప్రతి సిప్ సిట్రస్ రుచిని పునరుజ్జీవింపజేస్తుంది. మాస్టర్ బ్లెండ్ లెమన్ 250 గ్రాముల ప్యాకెట్ రూ. 210 కి లభిస్తుంది. చామ్‌రాజ్ టీ సింగిల్-ఎస్టేట్ ఆర్థోడాక్స్ టీ, బ్రోకెన్ ఆరెంజ్ పెకో ప్యాకెట్ 500 గ్రాములు, 250 గ్రాములు వరుసగా రూ. 190, రూ. 110 ఉన్నాయి. ఈ సందర్భంగా యునైటెడ్ నీలగిరి టీ ఎస్టేట్స్ కంపెనీ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ శిలాజిత్ రాయ్ చౌదరి మాట్లాడుతూ చామ్‌రాజ్ టీ ఎస్టేట్ ఎల్లప్పుడూ మా వినియోగదారులకు అత్యుత్తమ నీలగిరి టీలను అందించడానికి అంకితం చేయబడిందన్నారు. మా కొత్త మాస్టర్ బ్లెండ్ వేరియంట్‌లు అల్లం, నిమ్మకాయల నాణ్యత, ఆవిష్కరణల పట్ల మా నిబద్ధతకు నిదర్శనమన్నారు.చామ్‌రాజ్ భారతదేశంలో అత్యధికంగా టీ ఎస్టేట్‌లను కలిగి ఉందన్నారు. విభిన్నమైన నలుపు, ఆకుపచ్చ, ఊలాంగ్ ఆర్థోడాక్స్ టీలను అందిస్తుందన్నారు. అల్లం, నిమ్మకాయ రుచులతో సహా కొత్త మాస్టర్ బ్లెండ్ టీలు ఇప్పుడు ఈ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉన్నాయన్నారు.

## మజ్లీస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీని కలిసిన మెదక్ జిల్లా మజ్లీస్ పార్టీ నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌:ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన మత ఘర్షణలో అరెస్టు అయిన ముస్లీం యువకులకు తగిన న్యాయం చేయడమేగాక, వారిని న్యాయపరంగా తగిన సహాయం అందించాలంటూ మంగళవారం మెదక్ జిల్లాకు చెందిన పలువురు మజ్లీస్ పార్టీ యువ నేతలు ప్రత్యేకంగా దారుస్సలామ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీని ప్రత్యేకంగా కల్సి విన్నవించారు. అందుకు ఆయన వెంటనే స్పందించి, మెదక్ జిల్లాలో జరిగిన మత ఘర్షణలో అన్యాయంగా అరెస్టు అయిన పార్టీ యువ నేతలకు పార్టీ పూర్తిగా అండగా నిలుస్తుందని, వారికి తగిన న్యాయం చేస్తానని తగిన హామీ ఇచ్చారు.

# రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చెయ్యాలి

## తెలంగాణ ప్రజాశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రజాశక్తి పార్టీ కార్యాలయంలో ఈరోజు రాష్ట్ర అధ్యక్షులు దొడ్ల వెంకట్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం రైతు రుణా మాఫీ విషయంలో ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ చేస్తమనడం సరైంది కాదని, ఎన్నికల ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేస్తామని అందరూ బ్యాంక్ లో అప్పు తెచ్చుకోండి అని చెప్పి ఇప్పుడేమో రేషన్ కార్డు ఉంటేనే రుణమాఫీ చేస్తామని చెప్పడం సరైంది కాదని, పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో పన్నెండు లక్షల మందికి రేషన్ కార్డులు జారీ కాలేదన్నారు. వారంతా పేద, మధ్యతరగతికి చెందిన కుటుంబాలకు చెందిన వారు వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేసి ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలుపుకోవాలని లేని పక్షంలో ప్రజలు తిరుగుబాటు చేస్తారని ఆయన అన్నారు. అంతే కాకుండా రైతుల పక్షాన తెలంగాణ ప్రజాశక్తి పార్టీ అసెంబ్లీ ముట్టడి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త బస్వరాజ్ పాటిల్, రాష్ట్ర కార్యదర్శి వీరెష్, జిల్లా అధ్యక్షులు రవి, ఇంఛార్జి బ్రహ్మచారి, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ రషీద్ పట్టణ అధ్యక్షులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు అండగా నిలిచిన సోనూసూద్ చారిటీ సభ్యులు

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



జిన్నారం మేజర్ న్యూస్:రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ కుటుంబానికి సోనూసూద్ చారిటీ సభ్యులు అండగా నిలిచి ఆదుకున్నారు.సిద్దిపేట జిల్లా పల్లంపట్ల గ్రామానికి చెందిన మస్త్యాల రవి (35), అతని భార్యకు ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న యువజన నాయకుడు, సోనూసూద్ చారిటీ సభ్యులు వి.ప్రవీణ్ రెడ్డి మంగళవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం అయిదు వేల రూపాయల5,000/ ఆర్థిక సహాయం అందించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి వ్యక్తులను గుర్తుపట్టలేని రవి భార్య త్వరగా కోలుకోవాలని భగవంతుడిని కోరారు.పేద కుటుంబాలు కష్టాల్లో చారిటీ సభ్యులు అండగా ఉంటారని తెలిపారు. కాగా కష్టకాలంలో తోడుగా నిలిచిన సోనూసూద్ చారిటీ సభ్యుడు వి.ప్రవీణ్ రెడ్డికి బాధిత కుటుంబ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన సర్పంచుల ఫోరం

## జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్ పాటిల్




రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేసిన సర్పంచుల ఫోరం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సంగమేశ్వర్ పాటిల్ మండలంలోని మహ్మదాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు సంగమేష్ పాటిల్ సోమవారం నాడు విద్యార్థులకు తన సొంత డబ్బుతో నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో ఉన్న పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేశారు సంగమేశ్వర్ పాటిల్ కు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యదుల్, అంగన్వాడీ టీచర్, సంగీత, మాజీ ఉపసర్పంచ్ దుర్గయ్య, అంజి, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ సమస్యలపై అఖిల పక్ష సమావేశం

## నిర్వహించాలని సిఎంకు బిసి నేత రాజు లేఖ

హుస్నాబాద్, మేజర్ న్యూస్ : నిరుద్యోగ సమస్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిడిశెట్టి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం సిఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుద్యోగులపై ప్రభుత్వ నిర్బంధం సరికాదని, వారి డిమాండ్లను గుర్తించి వాటిని పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. గ్రూప్ 1లో 563 నుంచి 1600కు పోస్టులను పెంచాలని, గ్రూప్ 2లో 780 నుంచి రెండువేల వరకు పోస్టులు పెంచాలని, గ్రూప్ 3, పోస్టులను పదకొండు వందల నుంచి 3 వేలకు పెంచాలని కోరారు. టీచర్ పోస్టులను కూడా 11 వేల నుంచి 25 వేలకు పెంచాలని, డీఎస్సీ పరీక్షలను రెండు నెలలు వాయిదా వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు నమిలికొండ ఐలయ్య, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీత్లా భవాని పండుగ



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : దూల్మిట్ట మండలంలోని బెక్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని శివాలి తండాలో బంజారుల సాంప్రదాయంగా సీత్ల భవాని పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుడు లకావత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ సిత్ల అంటే ఏడుగురు దేవతలు అని అర్థం అని మేరమ, త్వల్జా, సీత్లా, మంత్రల్, హింగ్లా, ద్వల్, అంగల్, కాంకలి, అనే పేర్లతో సీత్ల భవాని పిలుస్తారన్నారు. ప్రతి ఏడాది ఆషాడ ప్రపంచంలోనే అన్ని దేశాల్లో ఉన్న రాష్ట్రాల్లో ఉన్న బంజారులు మాత్రమే ఈ పండుగను జరుపుకుంటారన్నారు. బంజారా మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో సాంప్రదాయ పద్ధతులలో ప్రతి ఇంటి నుండి నవధాన్యాలను ఉడకబెట్టి బెల్లంతో చేసిన నైవేద్యాన్ని అమ్మవార్లకు చెల్లిస్తారన్నారు. అనంతరం అమ్మవారి నైవేద్యం సమర్పించిన తర్వాత నవధాన్యాలను రక్తంలో కలిపి పశువులు గొర్రెలు మేకల మీద చెల్లి వాటి నుండి దాటించడం జరుగుతుంది అన్నారు. పంటలు బాగా పండాలని ప్రజలు సంపద పెరగాలని అటవీ సంపద పెరగాలని రోగాల బారిన పడకుండా అందరూ ఆరోగ్యాలతో ఉండాలని గిరిజనులు సీత్ల భవాని అమ్మవారికి మొక్కుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో లకావత్ హరిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ యాదగిరి నాయక్, మాజీ ఎంపీటీసీ బీక్య నాయక్, కిషన్ నాయక్, రూప్ల నాయక్, హరి సింగ్ రెడ్డి నాయక్ రాజు నాయక్ లక్ష్మణ్ హూన్య ఉమా,తిరుపతి, బీమా,సురేష్, వెంకటేష్ నాయక్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నీటితో చెరువులు కుంటలు నింపాలి




మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్ : గోదావరి జలాలతో తపాస్ పల్లి, వెల్దండ,లద్నూర్, రిజర్వాయర్ లు నింపి కాలువల ద్వారా చెరువులు కుంటలు నింపాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ అన్నారు. మంగళవారం పార్టీ నాయకులతో కలిసి దూల్మిట్ట తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టి తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్ మాట్లాడుతూ గోదారి నీటితో తపాస్పల్లి,రిజర్వాయర్ వెల్దండ,లద్నూర్ రిజర్వాయర్లను నింపి కాలువల ద్వారా రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిజర్వాయర్లు నింపడం ద్వారా దూల్మిట్ట మండలంలోని రైతులకు సాగునీరు సౌకర్యం ఉంటుందని అన్నారు. కాలువల నీటిపై ఆధారపడిన రైతులు నారులు పోసి వర్షాలు లేక కాలువ నీరు లేక రైతులు పూర్తిగా ఆందోళన చెందుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే రిజర్వాయర్లు చెరువులు కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేను ఎడల సినిమా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చొప్పరి ప్రసాద్, ప్రభాకర్,మహేష్,కిష్టయ్య,కనకయ్య, రాజేందర్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### సిజన్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి డాక్టర్ సలావుద్దిన్ అస్మా క్లినిక్ హెల్త్ సెంటర్



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ సిజన్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ సలావుద్దీన్ అస్మా క్లినిక్ హెల్త్ సెంటర్ సిరూర్ సూచించారు ఇంటి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఆహారం తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అదేవిధంగా డెంగ్యూ వ్యాధి నివారణకు చేయవలసినవి జాగ్రత్తలు సూచించారు దోమలు కుట్టకుండా ఉండేందుకు నిండుగా చేతులపై దుస్తులు ధరించాలి దోమల నివారణకు మందులు వాడాలి దోమలు ఇంటిలోనికి రాకుండా తలుపులు మరియు కిటికీలు వైర్ మెష్ ను అమర్చాలని డాక్టర్ సలపుద్దీన్ సూచించారు